ప్రజాశక్తి
బుధవారం 28 ఫిబ్రవరి 2024 5 కర్నూలు

వైసిపిని వీడనున్న గుమ్మనూరు ?

- పార్టీకి, పదవికి రాజీనామా చేసే యోచన
- టిడిపి వైపు అడుగులు
- ఆ పార్టీలో వ్యక్తమవుతున్న వ్యతిరేకత

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గుమ్మనూరు జయరాం వైసిపిని వీడనున్నట్లు తెలుస్తోంది. వైసిపికి, మంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు సమాచారం. టిడిపి వైపు ఆయన అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో గుమ్మనూరు అడుగులు ఎటు వైపు పడనున్నాయన్న చర్చ సాగుతోంది...

జిల్లాలోని ఆలూరు నియోజకవర్గం నుంచి వైసిపి తరపున గెలుపొందిన గుమ్మనూరు జయరాం వైసిపి ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. మంత్రివర్గ విస్తరణ సమయంలోనూ ఆయనను మంత్రిగా తొలగించకుండా తిరిగి కొనసాగించారు. ఇటీవల వైసిపి అధిష్టానం చేపట్టిన నియోజకవర్గ సమన్వకర్తల మార్పుల్లో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో సిట్టింగ్ మంత్రి గుమ్మనూరు జయరాంను కాదని ఆ స్థానంలో చిప్పగిరి జడ్పీటిసి బుసినే విరూపాక్షిని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. గుమ్మనూరు జయరాంను కర్నూలు ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. తాను ఎంపి అభ్యర్థిగా పోటీ చేయనని, ఆలూరు నుంచే పోటీచేయాలని భావిస్తున్నట్లు జయరాం వైసిపి అధిష్టానంతో తేల్చి చెప్పారు. గుమ్మనూరు జయరాం వైసిపి అధిష్టానానికి దూరంగా ఉంటూ వచ్చారు. అధిష్టానం పలు సార్లు ప్రయత్నించినా జయరాం అందుబాటులోకి రాలేదు. దాంతో కర్నూలు ఎంపి అభ్యర్థిగా కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై.రామయ్యను ఖరారు చేశారు. తరువాత గుమ్మనూరు జయరాం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అమరావతికి పిలిపించి మాట్లాడారు. తరువాత ఈ నెల 15న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడి వివాహానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హాజరైన సమయంలో గుమ్మనూరు జయరాం కూడా హాజరయ్యారు. దాంతో జయరాం వైసిపిలో కొనసాగుతున్నారని చర్చ సాగింది. మళ్లీ ఆయన వైసిపిని వీడేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి, మంత్రి పదవికి కూడా జయరాం రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

రెండు, మూడు రోజుల్లో తన రాజీనామాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా విరూపాక్షిని నియమించినప్పటి నుంచి జయరాం వైసిపి పట్ల అసంతృప్తితోనే ఉన్నారు. ఆయన వర్గంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ వైసిపికి, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేశారు. తాజాగా మంగళవారం దేవనకొండ మండల వైసిపి కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జడ్పీటిసి రామకృష్ణ వైసిపికి రాజీమానా చేశారు. దీంతో జయరాం వైసిపిని వీడనున్నారన్న ప్రచారానికి బలం చేకూరుతోంది. జయరాం టిడిపిలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ పెద్దలతో మంతనాలు సాగించినట్లు సమాచారం. టిడిపి తరపున ఆలూరు లేదా గుంతకల్లు నుంచి తనకు పోటీకి అవకాశం కల్పించాలని జయరాం కోరినట్లు తెలుస్తోంది. అయితే జయరాం టిడిపిలో చేరడం పట్ల ఆ పార్టీ నాయకుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నట్లు సమాచారం. దీంతో గుమ్మనూరు జయరాం అడుగులు ఎటువైపు పడనున్నాయనే చర్చ నడుస్తోంది. ఈ చర్చకు గుమ్మనూరు జయరాం ఎలా ఫుల్‌స్టాప్ పెడతారనేది వేచి చూడాల్సిందే.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి కావాలి

టెలికాన్ఫరెన్స్‌లో అధికారులతో జిల్లా కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను టెలీకాన్ఫరెన్స్ ద్వారా అదేశించారు. మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్లు , మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే 62 వేల దాకా రిజిస్ట్రేషన్ అయ్యాయని, మరో 10 వేల దాకా పెండింగ్ ఉన్నాయన్నారు. వీటిని త్వరిత గతిన రిజిస్ట్రేషన్ చేయించాలని ఆదేశించారు. 5.45 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు జిల్లాకు వచ్చాయని, వాటిని వారంలోపు పంపిణీ పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒ, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, ఎంపిడిఒ లను కలెక్టర్ ఆదేశించారు. ఫామ్ 7 కు సంబంధించి 0.1 శాతానికి పైన ఉన్న వాటిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనుమతి కోసం పంపిస్తున్నా మన్నారు. సిఇఒ నుండి నుండి అనుమతి వచ్చిన వాటిని మాత్రమే తొలగించాలని కలెక్టర్ ఆర్ఒలను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకానికి సంబంధించి కర్నూలు డివిజన్‌లో 5,160, ఆదోని డివిజన్ 4,681, పత్తికొండ డివిజన్ 1,059 పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. టెలి కాన్ఫరెన్స్ లో మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కర్నూలు ఆర్‌డిఒ శేషి రెడ్డి, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, డిఎం హెచ్ఒ రామగిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెట్ పరీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా లోని 5 సెంటర్లు , హైదరాబాదులో ఒక సెంటర్ నందు టెట్ పరీక్ష నిర్వహించామని, అన్నీ చోట్ల ఎటువంటి ఘటనలు పునరావృతం కాలేదని జిల్లా ఇన్‌చార్జ్ డిఇఒ ఎస్.శామ్యూల్ పాల్ తెలిపారు.

జిల్లాలో కేంద్రాలు అయోన్ డిజిటల్ సెంటర్, దూపాడు, బీమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆదోని జి. పుల్లా రెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కర్నూలు, జి.పుల్లయ్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కర్నూలు సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజీ, ఎమ్మిగనూర్, హైదరాబాదులోని అయోన్ డిజిటల్ జోన్, ఖర్మన్ ఘాట్‌లో నిర్వహించారన్నారు. ఈ సెంటర్లలో ఉదయం 1777 మంది అలాట్ చేశామని, అందులో 1479 హాజరు అయ్యారని, 298 గైర్హాజరు అయ్యారన్నారు. మధ్యాహ్నం 1794 అలాట్ చేశామన్నారు.

మంగళవారం 1472 హాజరు అయ్యారని, 322 గైర్హాజరు అయ్యారన్నారు.

మొత్తానికి గాను 3571 అలాట్ చేయడం జరిగిందని, 2951 టెట్ పరీక్ష వ్రాయడం జరిగిందన్నారు. 620 గైర్హాజరు అయ్యారన్నారు. పరీక్షా కేంద్రాలు అన్ని పరిశీలించి అన్ని వసతులు, సక్రమంగా టిసిఎస్ వాళ్ళు ఏర్పాటు చేశారన్నారు. అభ్యర్థులు పిల్లలందరూ ప్రశాంతమైన వాతావరణములో రాశారన్నారు.

రహదారుల్లో పెండింగ్ పనులు పూర్తి కావాలి

రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో డిఆర్ఒ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ

రహదారుల్లో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్ 40 రహదారిలోని అండర్‌పాస్, జగనన్న హౌసింగ్ కాలనీకి సర్వీస్ రోడ్ గురించి ఎన్‌హెచ్ 40 అధికారులను అడుగగా ఎన్‌హెచ్, రవాణా అధికారులతో కలిసి జాయింట్ సర్వే చేసి అండర్ పాస్ కల్పించడం కుదరదని అందుకు ప్రత్యామ్నాయ మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. వెంకయ్యపల్లె ఎల్లమ్మ గుడి సమీపంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. బళ్లారి చౌరస్తా నుండి రాజ్ విహార్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండే అంశంపై మున్సిపల్ అధికారులను అడుగగా మాస్టర్ ప్లాన్ తయారు చేసామని అప్రూవల్‌కు ఉన్నతాధికారులకు పంపామన్నారు. నగరంలో పలుచోట్ల బస్సు షెల్టర్లను త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులకు త్వరగా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం, ఆర్‌అండ్‌బి ఎస్ఇ నాగరాజు, ఆర్‌టిఒ రమేష్, డిప్యూటీ డెమో భాస్కర్, ఆర్‌టిసి అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గడువు పొడిగింపులో

మర్మమేంటి?

- మార్చి1 నుంచి ఎగ్జిబిషన్ నిర్మాణ ఏర్పాట్లు చేసుకోవాలి
- గడువు మించి 12 రోజులయినా పూర్తికాని టెండర్ ప్రక్రియ
- నూతన టెండర్లకు ఆహ్వానించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రతి సంవత్సరం ఎండా కాలంలో మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండులో కర్నూలు నగర ప్రజలకు వినోదాన్ని, ఆహ్లాదాన్ని పంచే ఎగ్జిబిషన్‌కు సంబంధించి ఈనెల 9న ఓపెన్ యాక్షన్‌లో ఒకరు టెండర్ సొంతం చేసుకున్నారు. ఇది 90 రోజులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ రోజుకు రూ.1,46,000 లాగా మున్సిపాలిటీకి చెల్లించాలి. మొత్తం కలిపి 90 రోజులకు ఒక రూ.కోటి 56 లక్షల టెండర్ సొంతం చేసుకున్నారు. దీనికి సంబంధించి అదేరోజు కానీ లేదా ఒక వారం లోపు పూర్తి పైకం చెల్లించి ఆర్డర్లు తీసుకోవాలి. కానీ టెండర్ సొంతం చేసుకున్న నాటి నుండి నేటికీ 19 రోజులు కావస్తున్నా కేవలం 50శాతం పేమెంట్ చేసి మిగతా పేమెంట్‌కు మరికొంత సమయాన్ని కావాలంటూ కాలయాపన చేస్తున్నారు. నిజానికి టెండరులో 8 మంది దాకా పాల్గొన్నారు. ఇందులో పాట గెలిచినవారు పూర్తి పైకాన్ని గడువులోగా చెల్లించాలి. లేనిపక్షంలో అధికారులు దాన్ని అధికారికంగా రద్దు పరచడమా లేక రెండవ స్థానంలో ఉన్న వారికి ఇవ్వడమా ఇవి రెండు లేకపోతే మరోసారి నూతన టెండర్లకు ఆహ్వానించాలి. ఇది కాదని మూడు వారాలు గడుస్తున్నా కేవలం సగం పేమెంట్‌తో వారికె ఇవ్వాలని ఉద్దేశంతో కాలయాపన చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టెండర్లో పాల్గొన్నవారు వాపోతున్నారు. ఇది మున్సిపల్ కమిషనర్ పునరాలోచించి మార్చి ఒకటో తేదీ లోపు నూతన టెండర్లకు ఆహ్వానించాలని ఇలా రూల్స్‌కు వ్యతిరేకంగా ఇష్టానుసారంగా ప్రవర్తించకూడదని, ఇలా గడువు పెంచుతూ పోవడం కంటే టెండర్లకు ఆహ్వానించకుండా వారికే పిలిచి ఏకపక్షంగా ఇచ్చి ఉంటే బాగుండేదని అంటున్నారు. ఏది ఏమైనా దీనికి సంబంధించి పునరాలోచించి ఒకటో తారీకు నుండి ఎగ్జిబిషన్ ప్రక్రియ మొదలయ్యేలా చేసి కర్నూలు నగర ప్రజలకు వినోదాన్ని ఇచ్చే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే గతేడాది మాదిరి మున్సిపాలిటీ నష్టపోవలసి వస్తుందని చెప్పారు.

ఒపిఎస్ అమలు చేసే

వారికే మద్దతు : యుటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రానున్న ఎన్నికల్లో పాత పెన్షన్ అమలు చేసేందుకు సిద్ధంగా ఉండే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్‌పాటి తెలిపారు. మంగళవారం కర్నూలు కార్మిక కర్షక భవన్ ఆవరణంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్లెట్ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రవికుమార్, నవీన్‌పాటీ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వంలో భాగమేనని గుర్తించి వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఒపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండు చేశారు. ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్ లెట్ ద్వారా సిపిఎస్, జిపిఎస్ విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిగే నష్టాలను తెలియజేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్యవంతులను చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు పోస్ట్‌కార్డు ద్వారాపాత పెన్షన్ అమలు చేయుటకు హామీ ఇవ్వాలన్నారు. అలా హామీ ఇచ్చిన వారికే ఉద్యోగ ఉపాధ్యాయుల మద్దతు అని ఇప్పటికే పోస్ట్ కార్డులు పంపించామని, రాజకీయ పార్టీలకు మెమొరాండాలను సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువ, కార్యదర్శులు తిమ్మన్న, దుర్గా వివిధ మండలాల అధ్యక్షులు ప్రసాద్, సురేష్, హనుమన్న, మారెప్ప, షబ్బీర్, కాంతారావు, రాముడు, మోహన్, మదిలేటి, మార్కు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్లెట్ పుస్తకావిష్కరణ చేస్తున్న నేతలు

ఆకెపోగు ప్రభాకర్‌ను పరామర్శించిన బిటి నాయుడు, కోట్ల

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కోడుమూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా తనను కాకుండా వేరొకరి పేరును ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఆకెపోగు ప్రభాకర్‌ను మంగళవారం టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కేంద్రం మాజీ మంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఆలూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు వేరువేరుగా మహబూబ్‌నగర్ నేహాషైన్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కెఇ. జగదీష్, పోతురాజు రవికుమార్, డి.జేమ్స్, గజేంద్రగోపాల్, శేక్షా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న గౌరుచరిత

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి అన్నారు మంగళవారం కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ చంద్రశేఖర్ నగర్ కాలనీలలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,19 వ వార్డ్ ఇంచార్జి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, అర్బన్ నాయకులు బన్నూరు అశోక్ కుమార్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై వైద్య సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ ఆడిటోరియంలో పల్స్ పోలియోపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యులకు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు, క్షేత్ర స్థాయి పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడేందుకునేందుకు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను తప్పక వేయించాలని తెలిపారు. మార్చి 3న చుక్కలు వేయించుకోలేని వారికి 4, 5 వ తేదీల్లో పల్స్ పోలియో బృందాలు ఇంటింటికి తిరిగి చుక్కల మందు వేయాలని తెలిపారు. 3న పట్టణ ప్రాంతాలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలోని సిబ్బంది ద్వారా ఎంతమంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నారో సర్వే చేయించి ఎంత వాక్సిన్ అవసరమో ఇండెంట్ పెట్టి తీసుకోవాలన్నారు. ముఖ్యముగా ప్రయాణంలో ఉన్న పిల్లలకు బస్టాండులలో , రైల్వే స్టేషన్లలో, ఇటుకబట్టీలలో పనిచేసే వారి పిల్లలను, సంచార జాతులవారి పిల్లలను, రోడ్డు పనులు చేస్తున్న వారి పిల్లలను, క్వారీలో పనిచేసే వారి పిల్లలను గుర్తించి వారందరికీ పోలియోచుక్కలు వేయాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు తల్లి సంరక్షణలో ఇంట్లో , కొందరు తల్లి తండ్రుల సమక్షంలో పొలాలలో , కొంత వయస్సు వారు అంగన్వాడి బడులలో, మరికొందరు స్కూళ్లలో ఉంటారన్నారు. పల్స్ పోలియో రోజున వారిని ఎక్కడ ఉన్నా గుర్తించి వారికి వాక్సిన్ అందిచాలని తెలిపారు. ఎక్కడైనా ఐలార్ , డీప్ ఫ్రీజర్ పనిచేయకపోతేవెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాక్సిన్ ఇండెంట్ ఎంత అవసరమో పెట్టి వాక్సిన్ తీసుకోవాలని సూచించారు. డెమో ప్రమీలమ్మ మాట్లాడుతూ మెటీరియల్, అవసరమైన ఫార్మేట్స్, సకాలంలోనే అందిస్తామన్నారు. పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్లను జన సమూహాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అతికించి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. డబ్లుహెచ్ఒ సర్వేలెన్స్‌మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా పల్స్‌పోలియో, వ్యాక్సిన్ వివిఎం పట్ల తీసు కోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం అధికారులతో కలిసి పల్స్ పోలియో గోడ పత్రికను ఆవిష్కరించారు. డిపిఎంఒ డాక్టర్ ఉమా, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డెమో ప్రమీలమ్మ, ఎస్ఒ హేమసుందరం, డిపిహెచ్ఎన్ ఇందిరా డెమో సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

ట్రాఫిక్ సమస్యపై నివేదించిన పిపిఎస్ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ట్రాఫిక్ సమస్యను వివరిస్తున్న ఇ.పుల్లారెడ్డి

కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్యతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి అంశాలపై పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి నివేదించారు. నగరంలో10కిలోమీటర్ల పొడవైన రోడ్ల భవనాల శాఖకు చెందిన ప్రధాన రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న సమస్యలపై సర్వే చేసి తయారుచేసిన ఫోటో డాక్యుమెంటును అధికారుల అనుమతితో స్క్రీన్‌పై ప్రదర్శించి వాటి వివరాలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఆర్ అండ్ బి రోడ్లపై 25 ఏళ్ల నాటి ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ట్రాఫిక్‌కు అంతరాయంగా మారాయిని అన్నారు. ఎడమవైపు వెళ్లేందుకు(లెఫ్ట్ ఫ్రీ) చర్యలు తీసుకోవాలని ఉదాహరణలతో సహా వివరించారు. టీ టైపులో ఉండాల్సిన ట్రాఫిక్ లైట్లు కొన్ని కూడళ్లలో ఎల్ టైపులో ఉన్నాయని, బంగారు పేట లాంటి కొన్ని కూడళ్లలో రోడ్డు ఒకవైపు ఉంటే సిగ్నల్స్ ఒకవైపు చూపుతున్నాయన్నారు. పాత కంట్రోల్ రూమ్ కూడలిలో నిలుచున్న వాహనదారులకు 130 అడుగుల దూరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నందున పగలు సమయంలో కనిపించక గందరగోళానికి గురై సెన్సార్ కెమెరాల ద్వారా ఫైన్ లు పడుతున్నాయన్నారు. నంద్యాల చెక్ పోస్ట్ నుంచి నందికొట్కూరు వెళ్లే రోడ్డు పక్కనే ముగురు గుంతలు, ఇరుకు రోడ్లపై శిథిలమైన మోరీల(కల్వర్టుల) ఫోటోలను చూపించి ట్రాఫిక్ సమస్యల ప్రజల పడుతున్న ఇబ్బందుల గురించి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రతిరోజు వందలాదిమంది వృద్ధులు మహిళలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ అంతరాయంగా ఉన్న ఇలాంటి సమస్యలన్నీ కూడా తక్కువ ఖర్చుతో తక్కువ సమయంతో పరిష్కారం చేసేలా సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

ఎంపిటిసిలు పశ్నిస్తే జీర్ణించుకోలేని ఎంపిపి

ప్రజాశక్తి-పత్తికొండ

సమస్యలపై ప్రశ్నిస్తున్న ఎంపిటిసి పెద్దఈరన్న

వత్తికొండ ఎంపిపి నారాయణదాసు అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. 10 గంటలకు ప్రారంభం రావాల్సిన సమావేశం 11:30 గంటలకు ప్రారంభమైంది. గత మూడు నెలల కింద జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్ని సమస్యలు పరిష్కరించాం వాటిపై నివేదిక కావాలని దూదేకొండ ఎంపిటిసి పెద్ద ఈరన్న ప్రశ్నించారు. ఎంపిపి నారాయణదాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పరిధి ఎక్కడ వరకు ఉందో అక్కడ వరకే అడగండని దబాయించారు.మండలంలోని అన్ని సమస్యలు అడగడానికి మాకు హక్కు ఉందని ఎంపిపి గుర్తించాలన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో తాగు నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. పనులు లేక వలసలు వెళ్తున్నారని సభదృష్టికి తెచ్చారు. గ్రామాలలో పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక పనులు చేయక చెత్తాచెదారంతో దోమలతో ప్రజల ఆడుతున్నారన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఒకరికొకరు పరస్పర వాదోపవాదం చేసుకుని మమ అనింపిచారు. ఎంపిడిఒ రామారావు, వైస్ ఎంపిపి బలరాము, లక్ష్మీదేవి, ఎంపిటిసిలు నీలకంఠ, హోసూరుఎంపిటిసి నెట్టికల్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మట్టి పని మేస్త్రి కృష్ణ మృతి

నివాళులు అర్పించిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని 31వ వార్డు శరీన్ నగర్ మట్టి పని మేస్త్రి వి.కృష్ణ 26న రాయచూరులో తన మరదలు పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో బైకు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించాడు. భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు నగర కార్యదర్శి ఆర్.నరసింహులు, నగర అధ్యక్షుడు కె.సుధాకరప్ప, నగర నాయకులు జి.ఏసు తదితరులు కృష్ణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధుఃఖసాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కృష్ణకు ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయారు. నరసింహులు, సుధాకరప్ప, ఏసు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘంలో మట్టిపని మేస్త్రిల సంఘం సభ్యులుగా సిఐటియు సంఘంలో పనిచేస్తూ చాలా కాలంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో చురుకుగా కృష్ణ పాల్గొనేవారన్నారు. ఆయన మరణం సంఘానికి, కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల సహాయాన్ని అందించి ఆదుకోవాలన్నారు. మట్టి పని మేస్త్రీలు ఎంజె. ఈశ్వరమ్మ, వెంకట్రాముడు, రామాంజనేయులు, సరోజమ్మ, లక్ష్మీదేవి, శేషమ్మ ,మల్లకల్లు శ్రీనివాసులు, రమాదేవి, శాంతమ్మ తదితరులు ఉన్నారు.

సూచనలు చేసిన సబ్ కలెక్టర్

ఎన్నికలపై అధికారులకు అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - ఆదోని

సెక్టోరల్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ సామగ్రి, చేయాల్సిన, చేయకూడని పనులు వివరిస్తూ చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తా యని తెలిపారు. సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శన చేయాలని, పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి వసతుల విషయమై లోటుపాట్లు ఉంటే వెంటనే తన దృష్టికి తెచ్చి, వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎంపీడీవో (ఇంచార్జ్) విజయ్ శేఖర్, డిఎల్‌పిఓ వీరభద్రప్ప, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ఉపయోగించుకోండి

- జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్

ప్రజాశక్తి- దేవనకొండ

వివరాలను అడిగి తెలుసుకుంటున్న అమర్నాథ్ రెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కరివేముల, పాలకుర్తి గ్రామాలలో జరుగుతున్న ఫీడర్ ఛానెల్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేతన దారులతో మాట్లాడుతూ జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి పనులను ఉపయోగించుకోవాలని, హార్టికల్చర్ క్రింద ఇస్తున్న పండ్ల తోటలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబం 100 రోజుల పనిని సద్వినియోగం చేసుకోవడం వలన ఉన్నతి కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పిడి పకీరప్ప, ఏపీవో కృష్ణమూర్తి, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టెక్నాలజీ పురోగతితో దేశాభివృద్ధి

ప్రజాశక్తి - ఆదోని

సైన్స్ అండ్ టెక్నాలజీలో పురోగతి సాధించినప్పుడే దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర అన్నారు. మంగళవారం ఆదోనిలోని మిల్టన్ గ్రామ స్కూలులో నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని కరస్పాండెంట్ రమేష్ బాబు ఆధ్వర్యంలో సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు కొత్త తరం సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసే ప్రయత్నం నిరంతరం జరుగుతునే ఉండా లన్నారు. విద్యార్థులకు సాంకేతికతతోపాటు ఉల్లాసా న్ని, ఉత్సాహాన్ని అందించడంలో సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింహ గర్జన సభకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఆదోని

వంశీ చైతన్య నర్సింగ్ హోం ఛైర్మన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్‌ను ఆదోనిలోని నర్సింగ్ హోంలో మంగళవారం కలిసి కర్నూలులో జరిగే వికలాంగుల సింహగర్జన సభకు ఆహ్వానం పలికినట్లు కర్నూలు, నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం జేఏసి ట్రెజరర్ వీరన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ కమతం వెంకటేష్, నాయకులు సాబీర్, వెంకట్రావు, దాసరి విశ్వనాథ్ తెలిపారు. తన వంతు ఆర్థిక సాయంతోపాటు సహాయ సహకారాలు అందిస్తారని రమేష్ యాదవ్ వెల్లడించినట్లు పేర్కొన్నారు.

ఈరన్న స్వామి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి హుండీ రూ.111,32,643 నగదును భక్తులు సమర్పించుకు న్నారని డిప్యూటీ కమిషనర్ హెచ్ జి వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్వామి వారి గుండెని లెక్కి ంచడం జరిగిందన్నారు. బంగారం 46 గ్రాముల 540 మిల్లి గ్రాములు, వెండి 18 కేజీల 900 గ్రాము లు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి హెచ్ జి..వెంకటేష్, పాలకమండలి ఛైర్మన్ ఆర్.నాగరాజ్ గౌడ్, పాలకమండలి సభ్యులు, హుండీ పర్యవేక్షణ అధికారి పి.సి రాంప్రసాద్, గ్రేడ్-1 కార్యనిర్వహణా ధికారి ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు, సిబ్బంది, శ్రీ భ్రమరాంబ సేవసమితి వారు పాల్గొన్నారు.

పిల్లాపాపలతో... వలసలు

- పనులు లేకనే..
- 'ఉపాధి' అంతంతే..
- సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయలేదు
- అందుకే పిల్లలతో కలిసి వలసకు
- రైతులు, వ్యవసాయ కూలీల ఆవేదన

వలస వెళ్లడానికి సిద్ధంగా ఉన్న మినీ బొలెరో వాహనం

ప్రజాశక్తి -హోళగుంద

మండల కేంద్రమైన బీసీ కాలనీ నుండి పనులు లేక ఒంగోలుకు మంగళవారం పిల్లాపాపలతో వలస వెళ్లారు. వారితోపాటు చదువుకుంటున్న పిల్లలను సైతం తీసుకెళ్లారు. ఉపాధి హామీ పనులకు వెళితే సరైన సమయానికి కూలీ డబ్బులు చెల్లించడం లేదు. కూలీల రేట్లు కూడా అనుకున్నంత రావడం లేదని కూలీలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఒంగోలు ప్రాంతంలో తంబాకు పనులు అధికంగా ఉన్నాయని ఆడవారికి రూ.400 మగవారికి రూ.500 కూలీలు ఇస్తారన్నారు. ఇంతకుముందు బెంగళూరుకు వలస వెళ్లి వడగుంద శ్రీ సిద్దేశ్వర జాతర ఉండడం వల్ల వచ్చాము. ఇంకా ఇక్కడ ఉంటే మాకు ఇబ్బందిగా ఉంటుందని 'కూలికెళితే కుండ కాలే' అనే చందాగా మా బతుకులు ఉన్నాయని వాపోయారు. ఈ ఏడాది వర్షాలు లేక పంటలు పెట్టిన పెట్టుబడి సైతం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సీజనల్ హాస్టల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు లేదు

ఈ ఏడాది సీజనల్ హాస్టల్స్‌ను ప్రభుత్వం ఇంతవరకు ఏర్పాటు చేయలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇక్కడ మా పిల్లలకు చదివించడానికి తిండి పెట్టే వారు లేరు. అందుకోసమే మా వంట తీసుకెళ్తున్నామన్నారు. ఇంకో రెండు నెలలు చదువుకు దూరమైన పర్లేదు. మా పిల్లలు మా దగ్గర ఉంటే మాకు ధైర్యంగా ఉంటుందన్నారు.

ఇన్పుట్ సబ్సిడీ ఊసే లేదు

వర్షాలు లేక నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇన్పుట్ సబ్సిడీ మాట ఎత్తడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కనీసం ఇన్పుట్ సబ్సిడీ అయిన అందించి ఉంటే తమ పొలాల్లో వచ్చే ఏడాది కోసం పనులు చేసుకుని ఇక్కడే ఉండే వాళ్ళమని, ఇన్పుట్ సబ్సిడీ లేదని, ఇన్సూరెన్స్ లేదని వ్యవసాయ అధికారులు అడిగితే పై అధికారుల నుండి మాకు ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారని వలస వెళుతున్న రైతులు వాపోయారు.

పరామార్శిస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

శేషారెడ్డికి ఎమ్మెల్యే పరమార్శ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇబ్రహీంపురం శేషారెడ్డిని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మంగళవారం పరామా ర్శించారు. ఇబ్రహీంపురం శేషిరెడ్డి ఆరోగ్యం బాగలేదన్న విష యం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పట్టణంలోని గాంధీ నగర్ నందు ఆయన ఇంటికి వెళ్లి పరామార్శి ంచారు. ఆరోగ్య విశేషాలను తెలుసుకొని మనోధైర్యాన్ని తెలియజేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించండి

-ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. మురళి

ప్రజాశక్తి - మంత్రాలయం

మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. మురళి

నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని సెక్టోరియల్ ఆఫీసర్లకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. మురళీ ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పెద్దకడబూరు, కోసిగి మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు సేకరించాలని సూచించారు. గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఏవైనా సంఘటనలు జరిగాయా? కులాంతర వివాహం చేసుకున్న వారి వల్ల ఏవైనా ఘర్షణలు జరిగాయా? అనే విషయాలను సెక్టోరి యల్ పోలీసు అధికారుల ద్వారా, గ్రామ ప్రజలతో మమేకమై తెలుసుకొని నివేదిక ద్వారా జిల్లా స్థాయి అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో అప్రమత్తంగా నిఘా ఉంచి సమాచార సేకరణ ఉండాలని దాని ఆధారంగా జరగనున్న ఎన్నికల్లో పోలీసు భద్రత కల్పించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో పెద్దకడబూరు తహసీల్దార్ రుద్రగౌడు, కోసిగి సిఐ ప్రసాద్, మంత్రాలయం సిఐ ఏరిషావలి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శశిశేఖర్ ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేయాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపాల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ షెడ్యూలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు వి రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోనిలోని ఎస్టీయు భవన్‌లో కె రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపల్ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడ నాడలన్నారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్య బదిలీలు, ప్రమోషన్లు 2021, 2023లో జరిగా యన్నారు. మునిసిపల్ పాఠశాలలో జీవో నెంబర్ 117ను కొనసాగించి, మున్సిపల్ ఉపాధ్యా యుల పోస్టులను హేతు బద్ధీకరణ జరపాలన్నారు. జడ్పి, ప్రభుత్వ టీచర్స్ పొందే అన్ని సౌకర్యాలు మున్సిపల్ ఉపాధ్యాయులకు వర్తింప చేయాలన్నారు. ఆదోని పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. భీమరాజ్, రాష్ట్ర కౌన్సిలర్ లోక్యనాయక్,పట్టణ ఆర్థిక కార్యదర్శి డి. జంబలయ్య,ప్రహల్లాద, సుధాకర్ బాబు, రాజా సతీష్, ప్రసాద్, మారయ్య,వీరేష్, భాస్కర ఆచారి, గంగా నాయక్, వెంకటరామి రెడ్డి, శ్రీరాములు, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆదోని

స్వాధీనం చేసుకున్న మద్యంతో సిఐ

ఆదోని పట్టణంలోని శాంతి ఏస్టేట్ రాజీవ్‌నగర్ కాలనీ రోడ్డు వద్ద దాడుల నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ గోపి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 20 బాక్సుల కర్నాటక మద్యంను స్వాధీనం చేసుకొని ము ద్దాయి వెంకటేష్, మరో వ్యక్తి శ్రీనివాసులుపై కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేసి రిమాండ్‌కు తరలించా మన్నారు. అక్రమంగా మద్యం అమ్మినా, తరలించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో ఎస్ఐ తిరుపాల్, సిబ్బంది ఉన్నారు.

పాలకుర్తి తిక్కారెడ్డికే మా మద్దతు

- బాలనాగిరెడ్డిపై గెలిచే సత్తా ఆయనకు మాత్రమే ఉంది
- కోసిగి మండల టిడిపి సర్వసభ్య సమావేశంలో తీర్మానంలో నేతలు

టిడిపి సర్వసభ్య సమావేశంలో తీర్మానంలో నేతలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం టిడిపి టికెట్‌ను అధిష్టానం పాలకుర్తి తిక్కారెడ్డికి ఇస్తేనే మా మద్దతు ఉంటుందని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై గెలిచే సత్తా ఆయనకు మాత్రమే ఉందని కోసిగి మండల టిడిపి ఇన్చార్జ్ జ్ఞానేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కోసిగిలో టిడిపి శ్రేణులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పాలకుర్తి తిక్కా రెడ్డికి టికెట్ ఇస్తే మాత్రం మేము పనిచేస్తామని మరో వ్యక్తికి టికెట్ ఇస్తే మేం పని చేయమని వారు స్పష్టం చేశారు. తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శెట్టి, కోసిగి మండలం బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, కోసిగి టౌన్ అధ్యక్షులు పంపాపతి, కోండగేని వీరారెడ్డి, సాతునూరు కోసిగయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ,రణతిక్కన్న తదితరులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా అండగా ఉన్న నాయకుడు పాలకుర్తి తిక్కా రెడ్డి అని వైసిపి ప్రభుత్వంలో వైసిపి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు ఎదుర్కొని ప్రతి కార్యకర్తకు భరోసా ఇస్తూ వచ్చారని తెలిపారు. కార్యకర్తలకు కష్టమొచ్చిన నష్టం వచ్చినపుడు అండగా ఉండి ప్రతి కార్యకర్తను కాపాడుకుంటూ వస్తూ కుల, మతాలకు అతీతంగా అందరికీ దగ్గరయిన వ్యక్తి తిక్కారెడ్డి అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన పాలకుర్తి తిక్కా రెడ్డి విజయవంతం చేశారన్నారు. కోసిగి మండలంలో బిసిలు ఎక్కువగా ఉన్నామని టిడిపి అభ్యర్థి తిక్కా రెడ్డి అయితేనే మేము పనిచేస్తామని మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కప్పయ్య, వడ్డే రామయ్య, భీమయ్య,డీలర్ నరసన్న, వక్రాని వెంకటేశ్వష్,శీను,మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, ఖలదర్, గవిగట్టు ఈరయ్య, గుండాల ఈరయ్య, వందగల్ మాజీ సర్పంచ్ నరసింహులు,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు,మదిరి వీరారెడ్డి,యం పిటిసి సభ్యులు రాజు, పల్లెపాడు మాజీ సర్పంచ్ చంద్ర, సజ్జలగుడ్డం మాజీ సర్పంచ్ మల్లికార్జున,సాతునూరు ఉలిగయ్య, వెంకటేష్ ,చింతకుంట అంపయ్య, మారయ్య, దుద్ది ఈశ్వర్, ఆర్లబండ అయ్యప్ప, పెద్ద భూంపల్లి జనార్ధన్, ఐరన్ గల్ శివన్న, బెళగల్ గుండేష్, రామయ్య, పాండు, పెద్ద భూంపల్లి హనుమంతు నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A. No.119/2024 IN M.V.O.P. No.06/2021

K. Mahmad and 5 Others ...Petitioners
VS
M/S Transglobal Carrier Pvt Ltd., Aurangabad and 2 Others ...Respondents

NOTICE TO THE RESPONDENT NO.2

To
Respondent No.2.
The Bajaj Allianz General Insurance Co, ltd., Rep/ by its Deputy Manager, 4- A. Sreeman Rama Towers, Hanuman Nagar, OPP: to Kala Niketan, Dilshuk Nager, Hyderabad-60.

Whereas the above named petitioners filed petition Under Section 166 (1) (c) of Motor Vehicles Act for claiming compensation against you and the respondent No1 and 3 for the death of the deceased K. Usain Vali who died in the accident. Hence you are hereby required to appear before this court on 14.03.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)
V. Lakshmaiah,
B.Com. B.L., Advocate,
Yemmiganur Town, Kurnool Dist.

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A.No. 104/2024 IN M.V.O.P. No.38/2022

Salakalakonda Narasanna and 4 Others .... Petitioners
VS
Kuruva Madhu and 2 Others .... Respondents

NOTICE TO THE RESPONDENT NO.2

To
Respondent No.2.
V. Sabarinadh S/o. Venkateswararao, Hindu, Major, Owner of trolley auto bearing No. AP 39 X 0081, H.NO. 12-128, Amaravathi Post and mandal, Guntur Dist.

Whereas the above named petitioners filed petition Under Section 166 (1) (c) of Motor Vehicles Act for claiming compensation against you and the respondent No1 and 3 for the death of the deceased Salakala konda Sarswathi who died in the accident. Hence you are hereby required to appear before this court on 07.03.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)
V. Lakshmaiah,
B.Com. B.L., Advocate,
Yemmiganur Town,
Kurnool Dist.

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A.No. 89/2024 IN M.V.O.P. NO. 06/2023
Between:-

B. T. Mallikarjuna Minor,
R/ by his father B.T. Anjaneyulu as his natural Guardian ...Petitioner
VS
T. Dasarath and another ...Respondents

NOTICE TO THE RESPONDENT NO.1.

To
RESPONDENT NO.1:-
T. Dasarath S/O T. Sankaralah, Hindu, Aged about 24 Years, Driver cum Owner of TATA Zest Car bearing NO. AP 04 BG 4842, H.NO. 5-121, Middle Street, Peapully Village and Mandal, Nandyal Dist.

Where as the above named petitioner filed petition Under Section 166 (1) (A) of Motor Vehicles Act for claiming compensation against you and respondent No.2 for the injuries sustained by the minor petitioner. Hence you are hereby required to appear before this court on 08.03.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)
V. Lakshmaiah,
B. Com. B.L., Advocate,
Yemmiganur, Kurnool Dist,

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A. No.120/2024 IN M.V.O.P. NO. 18/2022

K. Noor Mahammad @ Noor Mahammad ... Petitioner
Vs
Mallipeddi Venkateswaa Raoand 2 Others ... Respondents

NOTICE TO THE RESPONDENTS NO. 1 AND 2

To
Respondent No.1.
Mallipeddi Venkateswara Rao S/O Late Raghuramaiah, Hindu, Aged about 55 Years, Driver of lorry bearing No. AP 16 TX 8339, H.No. 21-187, NTR Arch, Nearby Vijayawada City, Krishna Dist.
Respondent No.2
Sakhamuri Sreeekanth
S/o S. Venkateswara Rao, Hindu, Aged about 44 Years, Owner of lorry bearing No. AP 16 TX 8339, H.No. 5-121, Nehru Nagar, Yanamandala Street, Bapulapadu Mandal, Krishna Dist.

Where as the above named petitioner filed petition Under Section 166 (1) (A) of Motor Vehicles Act for claiming compensation against yours for the injuries sustained by the petitioner. Hence you are hereby required to appear before this court on 14.03.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)
V. Lakshmaiah,
B.Com, B.L., Advocate,
Yemmiganur Town, Kurnool Dist.

విద్యార్థులను మభ్య పెడుతున్న ప్రభుత్వం : టిఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

ప్రచార ప్రకటనలతో విద్యార్థులను వైసీపీ ప్రభ ుత్వం మభ్య పెడుతోందని టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, అధికార ప్రతినిధి బోయ తేజ విమర్శించారు. మంగళవారం ఆదోనిలోని టీడీపీ కార్యాలయ ంలో అధ్యక్ష, కార్యదర్శులు బెస్త జయ సూర్య, బల్లేకల్లు సూర్య అధ్యక్షతన జరిగిన సమా వేశంలో వారు మాట్లాడారు. ఐటీఐ కళాశాల పూర్తయినా టీడీపీకి మైనారిటీల్లో పేరు వస్తు ందని నేటికీ నిరుపయోగకరంగా ఉంచారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయంలో ఆదోనికు జీఓ19 ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరయితే అమలు చెయ్యకుండా జాప్యం చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేవలం 3 కోర్సులతో తూతూ మంత్రంగా ఏర్పాటు చేశారని ఏద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ మైనారిటీ ఐటిఐ కళాశాల మంజూరు చేసిందంటూ అపద్దపు ప్రచారాలను తిప్పి కొట్టడానికే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆదోని నియోజక వర్గ ఉపాధ్యక్షులు నూర్, విష్ణు, రఘు, నవీన్, హేమంత్, రాజు, సుదీర్, తాహేర్ పాల్గొన్నారు.

'గుమ్మనూరు వెంటనే ఉంటాం'

ప్రజాశక్తి - దేవనకొండ

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వెంటే ఉంటామని దేవనకొండ మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ గుమ్మనూర్ జయరాం ఏ పార్టీ తరపున పోటీ చేస్తే అందుకు సహకరిస్తామని అన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

అనధికార వ్యాపారాలపై చర్యలు : డిడిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఫైళ్లను తనిఖీ చేస్తున్న డీడియం శ్రీకాంత్ రెడ్డి

అనధికార వ్యాపారాలు నిర్వహించుకుంటే కఠిన చర్యలు ఉంటాయిన డిడిఎం శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెట్ శ్రీకాంత్ రెడ్డి వ్యవసాయ కమిషన్ ఏజెంట్లు, కూరగాయల కమిషన్ ఏజెంట్ ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు అవి నీతికి పాల్పడిన, అనధికారికంగా వ్యాపారం నిర్వహి ంచిన, తూనిక పట్టిలలో అవకతవకలు, రైతులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టించుకున్న మా దృష్టికి తీసుకువస్తే వాళ్లపై తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్‌లో రైతులను మోసం చేస్తున్న కమిషన్ ఏజెంట్లపై నిఘా ఉంచాలని ప్రథమ శ్రేణి కార్యదర్శి పద్మావతికి సూచించారు.

డిడిఎంకు సిపిఐ వినతి : ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో కమిషన్ ఏజెంట్లు,దళారీ వ్యవస్థ నేడు అవినీతి, అక్రమాలతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని సిపిఐ ఆధ్వర్యంలో వ్యవసాయం మార్కెట్‌కు తనిఖీ కోసం వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెట్ అధికారి శ్రీకాంత్ రెడ్డికు వినతిపత్రం ఇచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, మంత్రాల నియోజవర్గ నాయకులు భాస్కర్ యాదవ్, ఏఐటీయూసీ నాయకులు వీరేషు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు మల్లికార్జున గౌడ్,సుంకన్న,చంద్ర, రమేష్ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

శ్రీమఠం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినట్లు శ్రీ మఠం మేనేజర్ యస్కే శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు సమాచారం అందించారు. శ్రీ మఠం నిర్వహణలో ఉన్న గురురాజంగనం భవనంలో ఫిబ్రవరి నెలలో 29 రోజుల హుండీ ఆదాయాన్ని దేవాలయ శాఖ అధికారులు శ్రీ మఠం అధికారులు సేవాదారుల సమక్షంలో హుండీ లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మంత్రాలయం చేరుకున్న భక్తులు మొక్కుబడులు కానుకల రూపంలో హుండీలో వేసిన ఆదాయాన్ని లెక్కించగా నగదు రూపంలో రూ.2,53,73,131 రాగా.. బంగారం 0.092 గ్రాములు, వెండి 0.720 గ్రాములు, వెండి బిస్కెట్లు 0.959 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు.

నేటి నుండి మస్తాన్‌వలి ఉరుసు

ప్రజాశక్తి - దేవనకొండ

విద్యుత్ దీప అలంకరణలో కొత్తపేట దర్గా

మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన హజరత్ దివానీ మస్తాన్ వలి దర్గా ఉరుసు ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతున్నట్లు దర్గా నిర్వాహకులు, గ్రామ పెద్దలు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 28 బుధవారం గంధం, గురువారం ఉరుసు, శుక్రవారం జియారత్ వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా దర్గాను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలను తిలకిం చడానికి కర్నూల్, అనంతపురం, మహబూబ్ నగర్, హైదరాబాదు,బళ్లారి తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తాదులు తరలివచ్చి స్వామి వారి దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

1న రాష్ట్రస్థాయి రాతి దూల లాగుడు పోటీలు

కొత్తపేట మస్తాన్ వలి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మార్చి 1వ తేదీన తెలుగు రాష్ట్రస్థాయి రాతి దూల లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాతి దూల లాగుడు పోటీల్లో పాల్గొనే వృషభాల యజమానులు రూ 500 ప్రవేశ చెల్లించాల న్నారు. గెలుపొందిన వృషభాలకు1,2,3,4,5,6వ బహుమతుల కింద రూ.50,000, రూ.40 వేలు, రూ.30,000, రూ.20,000, రూ.15,000, రూ.10,000 అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9705186481, 9640371702 సెల్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో కొలిచే వారికి కొంగబంగారం పేరొందిన శ్రీ దస్తగిరి స్వామి 268వ ఉరుసు ఉత్సవాలు మంగళవారం కమనీయంగా జరిగాయి. ఉదయానే దస్తగిరి స్వామి అశ్వని అందంగా అలంకరించి పురవిదుల గుండ మేళా తాళాలతో ఊరేగించారు. అశ్వని కి అడుగడు గున బిందెలతో నీలు పోసి మొక్కుబడి తీర్చుకు న్నారు. దర్గా చేరుకునే వరకు భక్తులు వెంటే నడిచారు. స్వామి వారి సమాధికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. భక్తులతో దర్గా కిటకిటలాడింది. ఆలూరు వైసీపీ ఇంచార్జి వీరుపాక్షి అధ్వర్యంలో ట్యాంకర్లతో నీటి సరఫరా చేశారు. ఊరుసులో భాగంగా ఏలాంటి అవాంఛనీయ సంఘ టన జరగకుండా సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. దర్గా పూజారులు,ముని మనుమలు రహీం తుళ్ళ, దస్తగిరి,కమిటీ సభ్యులు వడ్ల వెంకట రామయ్య,నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు శ్రీనివాస రెడ్డి, చిన్నయ్యప్ప, నరసింహులు,తిక్కయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ADONI
H.M.O.P.No.181/2022

Between
P.Suresh ...Petitioner
V/s
Mamatha @ Nirmala ...Respondent

NOTICE TO RESPONDENT

To
Mamatha @ Nirmala
W/o P.Suresh, D/o late Gottaiah,
Hindu, aged 23 years, resident of
Kowthalam (V)& (M), Kurnool Dist.,

Whereas the above name petitioner as filed above HMOP against the respondent for dissolving marriage by way of divorce. You are hereby noticed to respondent to appear before this Hon'ble Court on **01-03-2024 at 10:30 A.M.** either in person or through an Advocate to file any objection. If you fail to appear, the case will be heard and decided ex-parte.

// BY ORDER OF THE COURT //
N.Ramanjineyulu
Advocate for Petitioner,
Adoni, Kurnool District.

కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న 10-బొల్లవరం గ్రామ మహిళలు

'జనరిక్' మాయ

- ప్రయివేటు ఆస్పత్రుల్లో జోరుగా విక్రయాలు
- అధిక ధరలతో దోపిడీ
- మందుల దుకాణాల్లోనూ అదే దందా
- పట్టించుకోని సంబంధిత అధికారులు

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మూతబడిన జనరిక్ మందుల షాపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సామాన్య ప్రజలను జనరిక్‌తో మాయ చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో జనరిక్ మందులను ప్రయివేట్ ఆసుపత్రులలో అధిక ధరలకు అమ్ముతున్నా సంబంధిత అధికారులు వాటికి అడ్డుకట్టు వేయలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మందుల దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. రోగుల అమాయకత్వాన్ని మందుల దుకాణాల నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ ధరకు అమ్మాల్సిన జనరిక్ మందులను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. జాగ్రత్తగా పరిశీలిస్తే మాత్రం అసలు మోసం బయటపడుతోంది.

జనరిక్ మందులను ఎంఆర్‌పి ధరలో మందులను బట్టి 80 శాతం వరకు తగ్గించి విక్రయించాల్సి ఉంది. కానీ వంద శాతం వసూలు చేస్తూ ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో జనరిక్ మందుల ధరల దందా సాగుతోంది. ఒక అసుపత్రుల్లోనే కాక మందుల దుకాణాలలో సాగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అధికారులు ఒక్కసారి మందుల దుకాణాల వైపు చూస్తే చాలా చోట్ల ఈ మోసాలు బయట పడతయానే వాదనలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ప్రస్తుత రోజుల్లో వ్యాధుల బారి నుండి బయట పడటానికి ప్రతి ఇంట్లో వేల రూపాయల్లోనే మందులు వాడకం ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో తక్కువ ధరకే మందులను అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందులను అందుబాటులోకి తెచ్చింది. మధుమేహం, బిపి, ఉదరకోశ సంబంధిత, గుండె సంబంధిత వ్యాధులు ఇలా దీర్ఘకాలిక రోగాలకు తక్కువ ధరలకే మందులు ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరిక్ మందులను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రతి పట్టణంలోనూ ప్రత్యేకంగా జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేశారు. వైద్యులు రాసిచ్చిన మందులు ఈ జనరిక్ దుకాణాలలో తక్కువ ధరకు లభిస్తాయి. ఇక్కడ దొరికిన మందులనే కొందరు వైద్యులు తమ సొంత మందుల దుకాణాల్లో అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తుండడంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

ఫార్మాకు, జనరిక్‌కు తేడా ఇదే..

ఫార్మా మందులకు, జనరిక్ మందులకు మధ్య ధరలో భారీ వ్యత్యాసం ఉంటుంది. రెండు రకాల మందుల్లోనూ ముడి సరుకు, ఫార్ములా ఒక్కటే. రెండు రకాల మందుల ఎంఆర్‌పి ధర కూడా ఒక్కటే. అమ్మకంలోనే భారీ తేడా ఉంటుంది. ఫార్మా మందులైతే రూ.100 విలువ చేసేవి కేవలం 20 శాతం మాత్రమే కంపెనీలు డిస్కౌంట్ ఇస్తాయి. అటువంటి మందుల్లో ఎంఆర్‌పి ధరకు విక్రయించినా తప్పు లేదు. జనరిక్ మందులు అలా కాదు. ఎంఆర్‌పిలో 90 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుంది. అంటే రూ.100 విలువ చేసేవి కంపెనీలు రూ.10లకే సరఫరా చేస్తాయి. వంద రూపాయల మెడిసిన్ రూ.20 రూపాయలకే విక్రయించాల్సి ఉంటుంది. కొన్ని రకాల మందులు మాత్రం రూ.50 విక్రయించుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ ప్రయివేట్ మందుల దుకాణాల్లో రూ.20లకు విక్రయించాల్సిన మందులను రూ. 35 నుండి రూ.45 వరకు అమ్మకాలు సాగిస్తున్నారు. అయితే రూ.55 తమకు లాభసాటిగా ఉంటుందని వినియోగదారులు భావిస్తున్నారే తప్ప జనరిక్ మందులను ఇచ్చారని, ఇవి ఇంకా తక్కువ ధరకు వస్తాయనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు.

జనరిక్ దుకాణం బంద్..

నంద్యాల ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు తక్కువ ధరకు మందులు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి జనరిక్ ఔషధ మందుల షాప్‌ను ఏర్పాటు చేశారు. కానీ దాదాపు ఏడాదిగా షాప్ నిర్వహణలో లేక మూత పడింది. ఈ షాప్ అందుబాటులో ఉన్నపుడు చాలా తక్కువ ధరకు రోగులకు మందులు దొరికేవి. ప్రయివేట్ మెడికల్ షాపుల లబ్ధి కోసం ప్రభుత్వం అధీనంలో పొదుపు గ్రూప్ సభ్యుల ద్వారా నడిచే ఈ జనరిక్ మందుల షాప్‌ను బంద్ చేయించారు. ఈ షాప్‌నకు టెండర్‌లు పిలిచి మళ్ళీ ప్రారంభిస్తామన్న ఆసుపత్రి సూపరిండెంట్ ఇంత వరకు వాటి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ అధికారికి బయటి మెడికల్ షాప్‌ల నిర్వాహకులకు మధ్య ఒప్పందాలు ఉన్నాయని పలువురు అరోపణలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఎంఆర్‌పి కంటే అధికంగా అమ్మితే చర్యలు

- దాదా కలందర్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, నంద్యాల జిల్లా.

ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటాం. పట్టణంలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు మా దృష్టికి రాలేదు. మా దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

- ఖాళీ బిందెలతో కెజి ప్రధాన రహదారిపై నిరసన
- భారీగా నిలిచిపోయిన వాహనాలు
- నెల రోజులైనా పరిష్కరించని అధికారులు
- బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మండలం 10-బొల్లవరం గ్రామ మహిళలు నెల రోజులుగా తాగునీటి సమస్యను పట్టించుకోని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం ఖాళీ బిందెలతో కెజి ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు. గత నెల రోజులుగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్య తీర్చాలని మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వేడుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించే వరకూ కదిలేదని లేదని రహదారిపై బైఠాయించారు. దీంతో రెండు కిలోమీటర్ల మేరకు వాహనాలు భారీగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రాము, లక్ష్మీదేవి, లచ్చుమ్మ, రవనమ్మ, సాలమ్మ, కృష్ణవేణి, లలితమ్మ, సుభద్రమ్మ తదితరులు మాట్లాడుతూ తమ గ్రామంలో నెల రోజులుగా కొళాయిలకు నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు, ప్రజా ప్రతినిధులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామానికి వస్తున్నా నీటి సమస్యపై స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ నాగార్జున తమ సిబ్బందితో ధర్నా వద్దకు చేరుకున్నారు. గ్రామ పంచాయతీ అధికారులతో మాట్లాడారు. త్వరలోనే నీటి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

మహిళలతో మాట్లాడుతున్న బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ నాగార్జున

భూములు కోల్పోయిన రైతులతో

29న కలెక్టరేట్ ముట్టడి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర రెడ్డి

ప్రజాశక్తి- బనగానపల్లె రూరల్

నంద్యాల జిల్లాలో సోలార్, పవన విద్యుత్, పునరుత్పాదక విద్యుత్ పేరుతో రైతులను వారి భూముల నుండి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29న కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ ముట్టడిలో బాధిత రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం బనగానపల్లె మండలం పాతపాడు గ్రామంలో సోలార్ విద్యుత్‌కు భూములు కోల్పోతున్న రైతులతో కలిసి వారి భూములను ఎపి రైతు సంఘం నాయకులు పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. పాతపాడులో ఉన్న ప్రజలు 95 శాతం మంది భూములపై ఆధారపడి జీవిస్తున్నారని, మూడు కార్లు పండే పంటలను సోలార్ విద్యుత్ పేరుతో నాశనం చేయడం, దోచుకోవడం అన్యాయమన్నారు. సోలార్ విద్యుత్, ఇతర అభివృద్ధి పనుల పేరుతో మాడుకార్లు పంటలు పండే భూములలో పరిశ్రమలు పెట్టడం రైతుల కడుపుకొట్టడమేనని చెప్పారు. రాబోయే కాలంలో పంటలు పండించడానికి భూములు లేకుండా పోతాయని తెలిపారు. సమీపంలోనే ప్రభుత్వ భూములు, సాగు లేని, పంట పండని భూములు, రవ్వలకొండపైన 2 వేల ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. త్వరలో ఎన్నికలు ఉండడంతో సోలార్ భూసేకరణను తాత్కాలికంగా నిలిపివేశారే తప్ప ఏ ప్రభుత్వం వచ్చినా భూసేకరణ తప్పకుండా చేపడతారని, రైతులు ఈ విషయం తెలుసుకొని ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని రైతులందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా రైతుల భూములు తీసుకోదలిస్తే ముందుగా గ్రామసభ జరిపి 80 శాతం రైతులతో అనుమతి తీసుకుని, మార్కెట్ రేట్‌కు 4 రెట్లు అదనంగా నష్టపరిహారం చెల్లించి తీసుకోవాలని తెలిపారు. భూమికి భూమి నష్టపరిహారంగా ఇవ్వాలని, అక్కడే స్థాపించే ఏ పరిశ్రమలోనైనా బాధిత రైతులకు, వారి పిల్లలకు ఉద్యోగాలు, ఉపాధి చూపించాలని నిబంధనలు ఉన్నా పాటించడం లేదన్నారు. రాజకీయ నాయకుల కనుసన్నల్లో రైతులను బెదిరించి వారి భూములకు తక్కువ నష్ట పరిహారం చెల్లించి తీసుకుంటున్నారని చెప్పారు. ఈ రకంగా భూములను తీసుకోవడాన్ని ఎపి రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. నష్టపోయిన రైతాంగానికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఈ నెల 29న కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బారాయుడు, మద్దిలేటి, పాతపాడు, మీరాపురం గ్రామాల రైతులు నారాయణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, మహేష్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** అభివృద్ధి కోసం భూసేకరణ అంటూ రైతులను నిలువునా ముంచుతున్న కార్పొరేట్ సంస్థలపై పోరాటం ఆగదని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి అన్నారు. పాణ్యం మండలం ఆలమూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్ట్ పేరిట పిన్నాపురం గ్రామంలో 5 వేల ఎకరాలు సేకరించారని, అక్కడ ఇంతవరకు రైతులకు న్యాయం జరగలేదని, ఇప్పుడు సోలార్ పేరిట మండలంలోని ఆలమూరు, కందికాయపల్లే, బేతంచేర్ల మండలం ముసలాయి చెరువు గ్రామాల్లో మరో 2 వేల ఎకరాలు, 167వ జాతీయ రహదారి పేరిట రైతుల భూములు తక్కువ ధరకు పరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎక్కడైనా సరే భూసేకరణ చట్టం అమలు చేయాలని, భూమికి భూమి, రైతు కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న చేపట్టే కలెక్టరేట్ ముట్టడిలో ఆయా గ్రామాల రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర రెడ్డి

టిడిపిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి సమచిత స్థానం కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొలిమిగుండ్లలో వైసిపి నుండి పలువురు నాయకులు టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. వైసిపి నాయకుల అక్రమాలపై విచారణ జరిపిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎం రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వీఆర్ లక్ష్మిరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, పెట్టికోట గొంగటి హుస్సేన్ రెడ్డి, సత్యం రెడ్డి, నంద్యాల ప్రసాద్, ఎస్ రామ్మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి మాత ఆలయంలో కంచి పీఠాధిపతి

ప్రజాశక్తి ఆళ్లగడ్డ

పట్టణంలోని గాయత్రి మాత ఆలయంలో కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహా త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వార్లకు అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గాయత్రి మాత ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఆయన అనుగ్రహ భాషణం చేశారు. అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, జిపిఎ సంపత్‌లు అహోబిల దేవస్థానానికి విచ్చేయాలని కంచి కామకోటి పీఠాధిపతులను కోరారు. బుధవారం సాయంత్రం పీఠాధిపతి స్వామి అహోబిల క్షేత్రానికి వెళ్లనున్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

కంచి పీఠాధిపతిని అహోబిల దేవస్థానానికి ఆహ్వానిస్తున్నప్రధాన అర్చకులు, జిపిఎ

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి : డిఐజి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ కృషి చెయ్యాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయ రావు పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి సిహెచ్ విజయ రావుకు జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయ రావు, జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డితో కలిసి జిల్లా పోలీసు కార్యాలయాన్ని, కొత్తగా నిర్మిస్తున్న పోలీసు భవన సముదాయాన్ని, ఏఆర్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. డిపిఒలోని అన్ని విభాగాల పని తీరును, డిసిఆర్‌బి, స్పెషల్ బ్రాంచి, ఏఆర్ విభాగాల గురించి డిఐజి ఎస్‌పిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక వైస్సార్ సెంటినరీ హాల్లో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్‌ల డిఎస్‌పిలు, సిఐలతో డిఐజి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ అందరూ టీమ్ వర్క్‌గా పని చేసి ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుత వాతవరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించాలన్నారు. మద్యం, డబ్బు, బార్డర్ చెక్ పోస్టుల వద్ద అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ తనిఖీలు చేపట్టాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్స్, మర్డర్ కేసుల ముద్దాయిల అరెస్టు పెండింగ్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆయుధాల లైసెన్సుల డిపాజిట్లు, రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో జిల్లాలో జరిగిన ముఖ్యమైన, సంచలనాత్మకమైన నేరాల గురించి సమీక్ష చేశారు. ఎక్కువగా శాంతిభద్రతల సమస్యలు ఏర్పడిన విధానం, ప్రదేశం, కారణాల గురించి ఆరా తీసి, అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ నేరాలను, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కర్నూల్ రేంజ్ డిఐజి

'గురురాజ'లో అట్టహాసంగా సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - నంద్యాల : జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ ఎక్స్‌పో-2024 ఎగ్జిబిషన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్‌లు పి.మౌలాలి రెడ్డి, పి.షేక్షావలి రెడ్డి, డాక్టర్ జి.రవికృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొని భారతరత్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ఎగ్జిబిషన్‌లో సైన్స్, సోషల్ విభాగంలో 300 ప్రాజెక్టులు పైగా విద్యార్థులు తయారు చేశారు. శ్రీ గురు రాజ ఇంటర్నేషనల్ స్కూల్ ఎగ్జిబిట్ మోడల్ వీక్షకులందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మౌలాలిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న విజ్ఞాన ప్రతిభా పాటవాలను వెలికి తీయాలనే సంకల్పంతో ఈ ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ గురు రాజా విద్యార్థులు సైన్స్ ఎక్స్‌పో చాలా అద్భుతంగా నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొని డైరెక్టర్ మౌలాలి రెడ్డి, షేక్షావలిరెడ్డికి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రదర్శనలను తిలకిస్తున్న ముఖ్య అతిథులు

రౌడీ షీటర్ సత్యంరెడ్డిపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - పగిడ్యాల

మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకుల మధ్య చిచ్చుపెట్టి హత్య చేయించేందుకు ప్రయత్నించిన రౌడీ షీటర్ సత్యం రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి, వ్యకాసం జిల్లా నాయకులు కర్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకురాలు హుస్సేనమ్మ డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న నాగమ్మను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పగిడ్యాల మోడల్ స్కూల్ ప్రారంభం నుండి మధ్యాహ్న భోజనం పథకంలో నాగమ్మ, గుంపుల చెంచమ్మ, పుష్పవతి, రాణమ్మ, ప్రభావతి పని చేస్తున్నారని చెప్పారు. ఇటీవల వంట నిర్వాహకులకు ప్రభుత్వం ఖాతాలో దాదాపు రూ.90 వేలు జమ చేసిందన్నారు. బ్యాంకు నుంచి నాగమ్మ డబ్బులు తీసుకొస్తుండగా సత్యం రెడ్డి, పుష్పవతి, రాణమ్మ, ప్రభావతి డబ్బు లాక్కొనిపోయారని అన్నారు. కిరాణం షాపులో నిత్యవసరాలు వస్తువుల కోసం చేసిన అప్పు కట్టాలని అడగడంతో సత్యంరెడ్డి బెదిరించాడని వారన్నారు. డబ్బులు తీసుకురామని అడిగిన నాగమ్మ, చెంచమ్మలను వంట నిర్వాహకులుగా తొలగించాలని సత్యంరెడ్డి అధికారులపై ఒత్తిడి చేశాడన్నారు. అధికారులు ఒప్పుకోకపోవడంతో పుష్పవతి, రాణమ్మ, ప్రభావతిలు సత్యంరెడ్డి ప్రోద్బలంతో నాగమ్మ , చెంచమ్మలపై దాడి చేశారన్నారు. వంట నిర్వాహకులపై దాడి చేయించిన రౌడీ షీటర్ సత్యంరెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుతోపాటు పుష్పవతి, రాణమ్మ, ప్రభావతిలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రౌడీ షీటర్ సత్యం రెడ్డిపై, పుష్పవతి, రాణమ్మ, ప్రభావతిలపై సిఐటియు ఆధ్వర్యంలో ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

వైద్యశాలలో చికిత్స పొందుతున్న వంట నిర్వాహకురాలు నాగమ్మను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

29న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 29వ తేదీ ఉదయం 9:30 గంటలకు ఎపి రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి పీవీ ప్రతాపరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో గరుడ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, అవియాన్ ఇండియా హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఇంటర్వ్యూలకు అభ్యర్థులు వారి విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలతో హాజరు కావాలని పేర్కొన్నారు. విద్యార్హత 5వ తరగతి, ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని, వయసు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9440224291, 9154830286 లేదా www.apssdc. in సంప్రదించాలని పేర్కొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు సంబంధించిన ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున వైసిపిని వదిలి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ డ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో వైసిపి నాయకులు బి.గఫార్, వహీద్ మజీద్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు చెందిన యువకులు వారి తల్లిదండ్రులతో కలిసి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి హయాంలోనే ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు రాజకీయంగా వారికి ప్రత్యేక గుర్తింపును ఇచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. ముస్లిం మైనార్టీలు పార్టీలో చేరడం హర్షనీయమని, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న ముస్లిం మైనార్టీలు

మాట్లాడుతున్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

కార్యకర్తల అభీష్టమే అంతిమ నిర్ణయం

- టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

టిడిపి కార్యకర్తల అభీష్టం మేరకే తన అంతిమ నిర్ణయం ఉంటుందని పార్టీ డోన్ నియోజకవర్గం ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు నిర్వహించిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తాను ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ విజయవంతం చేశానన్నారు. ఇటీవల డోన్ నియోజకవర్గం నుండి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేరును ప్రకటించారని, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏ కారణాల చేత తనకు టికెట్ కేటాయించలేకపోయారనే విషయాన్ని నాకు ఇప్పటికీ తెలియజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 2న డోన్‌లో జరిగే కార్యకర్తల భారీ బహిరంగ సభలో తమ నిర్ణయాన్ని తెలియజేయాలని కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి అన్నారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి షేక్షావల్లి చౌదరి, తిరుమలేష్ చౌదరి, రాష్ట్ర క్రిస్టియన్ అధ్యక్షులు మేకల నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి, బీసీ సెల్ డోన్ నియోజకవర్గం అధ్యక్షుడు ఎర్రమల నాయుడు, రూబెన్, ఎస్సీ సెల్ పట్టణ కార్యదర్శి గూటం శివ, నల్లారెడ్డి, రామ్మూర్తి, రామకృష్ణ, రామ్ గోపాల్, వెంకటేశ్వర గౌడ్, లోకేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, నంద్యాల మధు, రామాంజనేయులు, మాధవ, వెంకటేశ్వర్లు మద్దయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే ఆరోగ్య సురక్ష : జడ్పిటిసి

ప్రజాశక్తి - పగిడ్యాల : ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జెడ్పిటిసి పుల్యాల దివ్య, సర్పంచి పెరుమాళ్ళ శేషన్న అన్నారు. మంగళవారం పగిడ్యాల సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న హాజరై మాట్లాడారు. నిరుపేదల కోసం, వారి అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారి ఆరోగ్యం కోసం కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు వివిధ రకాల వ్యాధులను చికిత్స అందించి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల వైద్యం ప్రజల ఇంటి వద్దకే వస్తుందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జడ్పిటిసి

రహదారిపై ప్రమాదకరంగా గుంత

- వాహనాల రాకపోకలకు ఇబ్బంది
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని టంగుటూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద ఆర్అండ్‌బి రహదారిపై కల్వర్టు వద్ద పెద్ద గుంత పడింది. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు రాత్రిపూట గుంతను చూడకుండా వెళ్లి ప్రమాదాల బారిన పడి గాయాల పాలవుతున్నారు. ఈ రహదారి మీదుగా బనగానపల్లె నుండి టంగుటూరు, నంద్యాలకు వాహనాల రాకపోకలు నిత్యం సాగిస్తుంటాయి. బనగానపల్లె-గాజులపల్లెకు వాహనాలు అధిక సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. ఇరుకు వంతెన వద్ద కల్వర్టుకు గుంత పడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వాహనదారులు, ప్రజలు తెలుపు తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు ఇరుకు వంతెన వద్ద గుంత పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అనంతపురం నుండి అమరావతి వరకు నేషనల్ హైవే చేయడంతో టంగుటూరు మీదుగా వెళ్లే రహదారిని నేషనల్ హైవేగా మార్చారు. నేషనల్ హైవే అధికారులు రోడ్డుకు గుంతలు పడినా, కల్వర్టులకు గండిపడినా పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు గుంతను పూడ్చాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

టంగుటూరు వద్ద రోడ్డుపై కల్వర్టుకు ప్రమాదకరంగా పడిన రంధ్రం

పది, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- మాస్ కాపీయింగ్ జరిగితే కఠిన చర్యలు
- పరీక్షల నిర్వహణ రాష్ట్ర పరిశీలకురాలు ఆర్ఎస్ గంగాభవాని

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో జరిగే పదవ తరగతి, ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, పరీక్షల నిర్వహణ రాష్ట్ర పరిశీలకురాలు ఆర్ఎస్ గంగా భవాని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పదో తరగతి పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లు, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కాస్టోడియన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కే.సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ గంగా భవాని మాట్లాడారు. పరీక్షల నిర్వహణలో మాస్ కాపీంగ్ జరిగినా, ప్రోత్సహించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి కె.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ విద్యార్థులకు 134 పరీక్షా కేంద్రాలు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే ప్రశ్న పత్రాలు, సమాధాన పత్రాలు జిల్లాకు చేరాయని, పోలీస్ స్టేషన్‌లలో భద్రపరిచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ డిఇఒ మహమ్మద్ బేగ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో మార్చి 18 నుండి రెగ్యులర్ విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం కమిషనర్ గోపాల్, డిసిఈబి సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, చీఫ్ సూపరిం టెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కాస్టోడియన్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆర్ఎస్ గంగా భవాని

సమస్త జీవులకు నీరే ప్రాణాధారం : బ్రహ్మానందచారి

ప్రజాశక్తి - బనగానపల్లె : సమస్త జీవులకు నీరే ప్రాణధారమని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జిల్లెల్ల ప్రాథమిక పాఠశాలలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో పొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం నీటి విశిష్టత ఎండలకాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యా విశిష్టతపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవులకు నీరే ప్రాణాధారమని, మనిషి ఆహారం లేకపోయినా కొన్ని రోజులు బతకొచ్చని, నీరు లేకపోతే కష్టమన్నారు. అటువంటి నీటిని పొదుపుగా వాడాలని నీటి విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు తవ్వాలని, చెట్లను పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.భాస్కరరావు, ఉపాధ్యాయులు బసవ నాగమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

3న పల్స్ పోలియో కార్యక్రమం

- జిల్లా వైద్య అధికారి డా. ఆర్. వెంకట రమణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో మార్చి 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఆర్.వెంకట రమణ తెలిపారు. మంగళవారం డిఎంహెచ్ఒ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రసన్న లక్ష్మి తో కలిసి పల్స్ పోలియోపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 0 నుండి 5 సంవత్సరాలలోపు దాదాపు 2 లక్షల 34 వేల 382 మంది పిల్లలు ఉన్నారన్నారు. 29 మండలాలు, 6 మున్సిపాలిటీలలోని 51 పిహెచ్‌సిలు, 16 అర్బన్ హెల్త్ సెంటర్‌లున్నాయని, 1313 పోలియో బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. 2,626 బృందాలను, అందులో టీం సభ్యులు 5,252ను నియమించడంతోపాటు అక్కడక్కడ 46 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. 3వ తేదిన పోలియో చుక్కలు వేయించుకోని వారి కోసం 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి చుక్కలు వేసేందుకు 60 మొబైల్ బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం 514 మంది ఏఎన్ఎంలు, 369 మంది ఎంఎల్‌హెచ్‌పిలు, 1597 మంది ఆశాలు, 1680 మంది అంగన్వాడీ కార్యకర్తలు పోలియో చుక్కల విధుల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేం దుకు 158 మంది మెడికల్ సిబ్బందిని సూపర్ వైజర్స్‌గా నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జెసి, ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో టీబి నివారణ అధికారి డాక్టర్ కాంతారావు, డాక్టర్ బాలాజీ, డెమో రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పోర్‌లైన్ క్రికెట్ విజేత సిక్సర్స్ జట్టు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని గుంతపాలెం వీధిలోని క్రీడా మైదానంలో పోర్‌లైన్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చాగలమర్రి పట్టణానికి చెందిన సిక్సర్స్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్స్‌గా గుంతపాలెం-1 జట్టు నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలైన సిక్సర్స్ జట్టుకు మొదటి బహుమతి రూ.20 వేలు కొలిమి హుసేన్‌వళి, షరీఫ్, మహబూబ్‌భాష, సున్నీలు, రెండవ స్థానంలో నిలిచిన గుంతపాలెం-1 జట్టుకు రూ.10 వేలు ఎంబి ఎలక్ట్రానిక్స్ ఇర్షాద్, వసీంలు, మూడవ స్థానంలో గుంతపాలెం-2 జట్టుకు ర. 7 వేలు సోనో, సిరాజ్‌లు, నాల్గవ స్థానంలో నిలిచిన మార్కెట్ లెవెన్ జట్టుకు రూ.4 వేలు అమరాన్ బ్యాటరీ డీలర్ ఆకుల ఇర్షాద్‌లు, మ్యాన్ ఆఫ్ ది బ్యాట్ అక్రంకు రూ.1500, మ్యాన్ ఆఫ్ ది బాల్ యూనస్‌కు రూ.1500 లను గోల్డ్‌స్మిత్ గౌస్‌లు అందజేశారన్నారు. .కార్యక్రమంలో పిడి దాదాపీర్, దాతలు, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

14 నుండి అహోబిలంలో బ్రహ్మోత్సవాలు

- సమిష్టిగా కలిసి విజయవంతం చేద్దాం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో మార్చి 14 నుండి 25వ తేదీ వరకు జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను సమిష్టిగా కలిసి విజయవంతం చేద్దామని నంద్యాల ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి అన్నారు. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం అహోబిల బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం ఆర్డిఓ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అహోబిల మఠం జిపిఎ సంపత్, కమ్యూనికేషన్ అధికారి సేతురామన్, డి.ఎస్.పి షర్ఫుద్దీన్, రూరల్ సిఐ హనుమంత నాయక్‌తో పాటు ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఫారెస్ట్, ఆర్టీసీ శాఖల అధికారుల పాటు మరికొన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 11 రోజులపాటు అహోబిల క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం బ్రహ్మోత్సవ ఆహ్వాన గోడపత్రికలను వారు విడుదల చేశారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ

ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం : ఛైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం, నీటి ఎద్దటి లేకుండా చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని కర్నూలు రోడ్డు బైరెడ్డి నగర్ నందు మున్సిపల్ ఛైర్మన్ ఆధ్వర్యంలో బోరు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోరు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కృష్ణవేణమ్మ, బ్రహ్మయ్య ఆచారి, మనోజ్ రెడ్డి, కౌన్సిలర్ లాలు ప్రసాద్, వార్డు ప్రజలు రాజు, హరి, మధు తదితరులు పాల్గొన్నారు.

బోరును ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

వైసిపి పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి

- వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జైద్ హుస్సేన్, నాయకులు అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహ్మద్ హుస్సేన్‌లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పట్టణంలో శాశ్వత అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ముస్లింల స్మశాన వాటికకు రూ. 50 లక్షలతో ప్రహరీ గోడ, కొండపేటలో రూ.35 లక్షలతో ఇదాబత్ ఖానను నిర్మించినట్లు తెలిపారు. కొండపేటలోని చార్ కమాన్ మసీదు వద్ద మూడు రూముల నిర్మాణానికి స్థలాన్ని దాత ఇచ్చారని, రూముల నిర్మాణానికి చాలామంది చందాలు ఇచ్చారని, అయితే మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి రూ. 3 లక్షలతో మూడు రూములకు మరమ్మతులు చేసి ఆయనే నిర్మించినట్లు చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. పట్టణంలోని ముస్లింలకు చేసింది ఏమీ లేదని, రాజకీయ లబ్ధి కోసం ముస్లిములను మాజీ ఎమ్మెల్యే మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రూ. 22 కోట్లతో 100 పడకల వైద్యశాలను, రూ. 8 కోట్లతో ఫోర్ లైన్ రోడ్డు, సెంటర్ లైట్లు వేయించి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఎవరెస్ట్ బాబు, ఖానిక్, కలాం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు

ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో నెరవాడ దగ్గర ఉన్న గిరిజన బాలికల పాఠశాల వసతి గృహంలో మంగళవారం కౌమార బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి, రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ ఆరిఫా బాను కౌమార బాలికలలో వచ్చే మానసిక సమస్యలు, యుక్త వయసులో కలిగే ఆకర్షణల విషయంలో తగు జాగ్రత్తల గురించి వివరించారు. ఆత్మవిశ్వాసంతో మానసిక ఒత్తిడి అధికమించి పరీక్షలలో ఏ విధంగా రాణించాలో వివరించారు. ఆత్మ న్యూనతకు లోను కారాదని అన్నారు. పోషకాహార నిపుణురాలు తేజస్విని పోషకాహార విలువల ప్రాధాన్యత, రక్తహీనత వంటి విషయాల గురించి వివరించారు. డాక్టర్ వసుధ, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ మిషన్ పింక్ హెల్త్ విభాగం ప్రత్యేకించి కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో మహిళా వైద్యులు నాగమణి, సరిత, సుసుమా, నాగరేఖ, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ ఆరిఫా బాను

దావాసమన్ ప్రకటన
మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No. 162/2008
1) లేటు పఠాన్ మాబున్ని వారసులు
2) పఠాన్ షరీఫ్ ఖాన్ ... వాదులు
V/s
1) షఫీవుల్లా బేగ్ వగైరా
6) పఠాన్ రజియ, సుమారు 47 సం॥, భర్త లేటు పఠాన్ ఆయుబ్ ఖాన్, ముస్లిం, కూలి.
7) షేక్ సోని, సుమారు 27 సం॥, భర్త షేక్ ఖాజా, ముస్లిం హౌస్ వైఫ్,
8) పఠాన్ రూబి, సుమారు 26 సం॥, భర్త పఠాన్ జమాల్ ఖాన్, ముస్లిం, హౌస్ వైఫ్,
9) పఠాన్ మన్సూర్, సుమారు 23 సం॥, తండ్రి లేటు పఠాన్ అయుబ్‌ఖాన్, ముస్లిం, కూలి.
10) పఠాన్ మహమ్మద్ అలి ఖాన్, సుమారు 21 సం॥, తండ్రి లేటు పఠాన్ అయుబ్‌ఖాన్, ముస్లిం, కూలి.
11) పఠాన్ ఆసియా, సుమారు 15 సం॥, డాటర్ ఆఫ్ లేటు పఠాన్ అయుబ్‌ఖాన్, ముస్లిం, స్టూడెంటు,
6 నుంచి 11 అందరు ప్రతివాదుల ఇంటి.నెం.10/82, కటికెపేట, శిరివెళ్ళ గ్రామం & మండలం, కర్నూలు జిల్లా.
.... 6 నుండి 11 ప్రతివాదులు
సదరు దావాలో వాదులు 1,2 ప్రతివాదుల పైన పర్మినెంటు ఇంజక్షన్ కోరి మరియు వారి తరుపున మనుషులు, వారి తరుపున వారసులు గాని, ప్లెయింటు షెడ్యూలు దాఖల ఆస్తిలో ప్రవేశించ కుండా వాదులు దావా దాఖలు చేయగా కోర్టువారు 6 నుంచి 11 ప్రతివాదులకు దావా సమన్స్‌కు గాను 14-03-2024 తేదికి వాయిదా వేసినారు. 6 నుంచి 11 ప్రతివాదులకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల ఉదయం 10.30 గంటలకు పైకోర్టుకు హజరై ఆక్షేపణలు తెలుపకొనవలె యును. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా : 14-03-2024
వి. రామచంద్రారావు గారు
వాదుల అడ్వకేటు, నంద్యాల.

విజయవాడ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేస్తున్న రాంపల్లె రఘు నాథరెడ్డి

ఆళ్లగడ్డ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు

ప్రజాశక్తి - చాగలమర్రి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ శాసనసభకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం చాగలమర్రి మండలం రాంపల్లె రఘునాథరెడ్డి మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని రాంపల్లె రఘునాథరెడ్డి గ్రామ సర్పంచిగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, సింగిల్ విండో అధ్యక్షులుగా పదవుల్లో కొనసాగారు. నేడు ఆళ్లగడ్డ నియోజక ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి - శ్రీశైలం : మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో మార్చి 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు పలువురు ప్రముఖులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, వేద పండితులు కలిసి ఆహ్వానం పలికారు. ప్రముఖులలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె. జవహర్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణలను వారు కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, ఆశీర్వచనం పలికి, శేష వస్త్రాలను, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

29న వికలాంగుల సింహ గర్జన

ప్రజాశక్తి - గడివేముల : కర్నూలులోని ఎస్‌టిబిసి గ్రౌండ్‌లో ఈ నెల 29వ తేదీ జరిగే వికలాంగుల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు రమణారెడ్డి కోరారు. గడివేములలో మంగళవారం సింహ గర్జన పోస్టర్లు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రభుత్వాలు, పాలకులు, ప్రజాప్రతినిధులు మారుతున్నారు తప్ప వికలాంగుల జీవితాలు మారడం లేదన్నారు. వికలాంగులు ఐక్యమత్తంగా ఉండి న్యాయమైన డిమాండ్లను సాధించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - కొత్తపల్లి : సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని ఎంపీడీవో జవహర్ బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజలకు పథకాలు అందించేందుకు సచివాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల సేవాభావంతో మెలగాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. సిబ్బంది బయటికి వెళ్లేటప్పుడు రిజిస్టర్లలో సమయం, ఏ పనిపై, ఎక్కడికి వెలుతున్నారన్న కారణాలను తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు ప్రజలు పోలీసువారికి పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి కోరారు. నంద్యాల జిల్లాకు సిఆర్‌పిఎఫ్ బలగాలు త్వరలో రానున్న సందర్భంగా వారు ఉండేందుకు కావాల్సిన వసతి సౌకర్యాలను ఆళ్లగడ్డ పట్టణంలోని ఒక స్కూల్‌ను ఎస్‌పి పరిశీలించారు. అనంతరం ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మకమైన కోటకందుకూరు గ్రామంలోని పోలింగ్ స్టేషను పరిశీలించారు. అనంతరం అక్కడున్న ప్రజలతో సమావేశమై ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ఎలాంటి భయాలకు లోను కాకుండా ఉండాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పోలీసు వారికి పూర్తిగా సహకరించాలని కోరారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పి షర్ఫుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్, సిఐలు హనుమంత నాయక్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

తగ్గుతున్న భూగర్భ జలాలు

- గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని పలు గ్రామాలలో భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. దీంతో గ్రామాలలో తాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉంది. ఈ ఏడాది వర్షాలు కూడా సరిగా పడలేదు. దీంతో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయి. మండలంలోని శ్రీరంగాపురం, డి.కొట్టాల, బీరవోలు, చిత్తరేనిపల్లె, మందలూరు, చందలూరు, చిలకలూరు గ్రామాలతో పాటు పలు గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. వర్షాలు సరిగా లేక భూగర్భ జలాలు తగ్గిపోవడంతో గ్రామాలలోని చేతిపంపులలో వందల అడుగుల లోతులో తాగునీరు ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. భూగర్భజలాలు తగ్గిపోతుండడంతో రబీలో సాగు చేసిన వరి పంటకు సాగు నీరు సరిగా అందడం లేదని, పంట చేతికి వస్తుందో రాదోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి ప్రారంభదశలోనే ఎండలు రోజురోజుకు పెరుగుతున్నందున రానున్న రోజులలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉంది.

తాగునీటి సమస్య రానివ్వం

మండలంలోని గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. అయితే గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య రానివ్వం. ఈ ఏడాది సరైన వర్షాలు పడకపోవడం వలన చిత్రేనిపల్లె, శ్రీరంగాపురం, డి కొట్టాల గ్రామాలతోపాటు పలు గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. ఇప్పటివరకు మండలంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాలేదు. రానున్న వేసవిలో కూడా తాగునీటి సమస్య వచ్చే అవకాశం లేదు. తాగునీటి సమస్య వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

- ప్రమోద్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: ATMAKUR
S.O.P. No. 01/2024.
Between
చెరుకు విజయ కుమార్ S/o. చెరుకు నాగరాజు, వయస్సు 22 సంవత్సరాలు H-No. 22-145, ఇందిరానగర్, వెలుగోడు గ్రామము మరియు మండలము నంద్యాల జిల్లా. ....పిటీషనర్
To, ఎవరికి సంబంధించినచో వారికి ... రెస్పాండెంట్స్
జనరల్ నోటీసు
పిటీషనర్ చెరుకు విజయకుమార్ పై కోర్టులో వారసత్వ సర్టిఫికేట్ కోరి అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ వాయిదా 19-3-2024 త తేదీన ఉదయం 10-30 లకు ఉన్నది. పై అర్జి విషయంలో ఎవరికైనా అభ్యంతరములు ఉన్నవారు స్వయముగా గాని, వారి తరుపున లాయర్ ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేకున్న మీ పరోక్షములో విచారించబడునని ఇందు మాలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 19-3-2024
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
SYED SIDDIQ AHMED,
B.A., LLB.,
Advocate, ATMAKUR-518422.
Nandyal Dist. Cell : 9985192803